# శివపాదములు

## శ్రీమతి లంక లలిత గారి సౌజన్యంతో

ఇది శ్రీమతి వేదవతీ ప్రభాకర్ గారి పాట అని ఆవిడ తెలియచేస్తున్నారు

శివపాదములుంచ నేను శిలనైనను కారాదా
కైలాసపు స్వామి మరల కలనైనను రారాదా

పూవునైన కాబోనా? పూజకైన నేలేనా?
కలత కనులు కరిగి ప్రభువు అభిషేకము కారాదా
|| శివపాదములు ||

కంటి పాప గంట విలును వింటి దారి నందిదేమొ
యెద నీ చిరుగజ్జె మోత, చెవులేమో డమరుకలు
|| శివపాదములు ||

వెలుగు దారిని వినువీధిని కనులేగును నీ కొరకై
మబ్బు వెంట మలుపు వెంట మనసులోని పిలుపు వెంట
నీవె నీవె మృత్యుంజయ నిలిచిపోగ రారాద
|| శివపాదములు ||



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com